
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 352 | సోమవారం 17 నవంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# నెలాఖరులోగా నోటిఫికేషన్




- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం తర్వాత కాంగ్రెస్‌కు ఆత్మవిశ్వాసం పెరిగిపోయింది
- ఈ ఊపులోనే స్థానిక సంస్థలకు వెళ్తే బాగుంటుంది అనేది ప్రభుత్వం భావిస్తోంది.
- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు
- దీంతో, బీసీ రిజర్వేషన్లపై అధికారులు 50 శాతం పరిమితిలోనే ఉండేలా కొత్త నివేదికను రూపొందించారు.
- ఈ నెలాఖరులోగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి ఊహించని ఉత్సాహాన్ని, రాజకీయంగా కొత్త బలాన్ని ఇచ్చింది
- ఈ గెలుపును పునాదిగా చేసుకుని.. ప్రభుత్వం ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపుతో కాంగ్రెస్ ప్రభుత్వం జోష్‌లో ఉంది. ఈ ఉత్సాహంతో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతోంది. అయితే.. బీసీ రిజర్వేషన్ల అంశం ప్రధాన సవాలుగా మారింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. దీంతో, బీసీ రిజర్వేషన్లపై అధికారులు 50 శాతం పరిమితిలోనే ఉండేలా కొత్త నివేదికను రూపొందించారు. ఈ నిర్ణయంపై బీసీల నుంచి వ్యతిరేకత రాకుండా నాయకులకు వివరించాలని సీఎం మంత్రులకు సూచించారు. ఈ నెలాఖరులోగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి ఊహించని ఉత్సాహాన్ని, రాజకీయంగా కొత్త బలాన్ని ఇచ్చింది. ఈ గెలుపును పునాదిగా చేసుకుని.. ప్రభుత్వం ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా.. గ్రామీణ ప్రాంతాల్లో తమ పట్టును మరింత బలోపేతం చేసుకోవడానికి ఈ ఎన్నికలను ఒక సువర్ణావకాశంగా కాంగ్రెస్ భావిస్తోంది. దీనిలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ (వెనుకబడిన తరగతుల) రిజర్వేషన్ల అంశం ప్రభుత్వం ముందు ఉన్న అతిపెద్ద సవాలుగా మారింది. గతంలో ప్రవేశపెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టపరమైన (లీగల్) సమస్యలు, అడ్డంకులు ఎదురవుతున్న నేపథ్యంలో.. అధికారులు మరో నివేదికను సిద్ధం చేశారు.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), బీసీలకు కలిపి మొత్తం రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ 50 శాతం మించకూడదు. ఈ న్యాయపరమైన పరిమితిని దృష్టిలో ఉంచుకుని.. మొత్తం 50 శాతం పరిమితిలోనే బీసీలకు రిజర్వేషన్లు కేటాయించేలా అధికారులు మార్గాలను అన్వేషించారు. దీనికి సంబంధించి ఒక సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.బీసీ రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి లోబడి కేటాయించడం వల్ల, కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. ముఖ్యమంత్రి మంత్రులకు కీలక సూచనలు ఇచ్చినట్లు సమాచారం. బీసీల నాయకులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడి.. న్యాయపరమైన చిక్కుల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని, ఇది కేవలం తాత్కాలికమేనని వివరించాలని ఆయన సూచించినట్లు తెలుస్తోంది. బీసీ సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని, భవిష్యత్తులో వారికి మరింత న్యాయం చేసే ప్రణాళికలను వివరించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ వ్యూహం రచిస్తోంది.ప్రస్తుత పరిణామాలు గమనిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెలాఖరులోగా లేదా తదుపరి నెల మొదటి వారంలోగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. - మిగతా3లో

## పద్మావతి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పట్టువస్త్రాల సమర్పణ





**అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 17**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సోమవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న మంత్రివర్యులకు టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం ప్రసాదాలు అందజేశారు.అనంతరం మంత్రివర్యులు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, సిఎం చంద్రబాబు ఆలోచనల మేరకు టిటిడి ఆలయాల్లో అన్నప్రసాదాలు పంపిణీకి చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాలకు భక్తుల సంఖ్య పెరుగుతోందని, అందుకు తగ్గట్టుగానే చర్యలు చేపట్టామన్నారు. తిరుచానూరు బ్రహ్మోత్సవాల్లో పంచమి తీర్థం రోజున దాదాపు 50 వేలకు పైగా భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కోసం టీటీడీ అన్ని వసతులు కల్పించిందన్నారు. ఈ నెల 20, 21 తేదీల్లో రాష్ట్రపతి గౌరవనీయులు ద్రౌపది ముర్ము తిరుచానూరు, తిరుమలలో శ్రీ పద్మావతీ అమ్మవారిని, శ్రీవారిని దర్శించుకునేందుకు వస్తున్నారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విజివో శ్రీ గిరిధర్, ఏవీఎస్వో రాధాకృష్ణ మూర్తి, టిటిడి ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దొంగలు దొరికిపోతారనే భయంతోనే

## సతీష్ కుమార్‌ను అంతమొందించారు

- టీటీడీ పరకామణిలో రూ.100 కోట్ల చోరీ జరిగిందన్న మంత్రి పార్థసారథి
- ఫిర్యాది సతీష్ కుమార్‌ను హత్య చేశారని ఆరోపణ
- వివేకా హత్య తరహాలోనే దీన్ని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నమని వ్యాఖ్యలు
- నెల రోజుల్లోనే ఛార్జ్‌షీట్, రాజీ కుదర్చడంపై తీవ్ర అనుమానాలు



**తిరుమల**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణిలో జరిగిన రూ.100 కోట్ల విదేశీ కరెన్సీ చోరీ కేసులో దొంగలు దొరికిపోతారనే భయంతోనే నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్‌ను అంతమొందించారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, ప్రజా సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను మంటగలిపి, దోపిడీకి పాల్పడ్డారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట్లాది మంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల క్షేత్రంలో గత పాలకులు - మిగతా3లో

## 19న రైతు ఖాతాల్లో డబ్బు

- వైయస్సార్ జిల్లా బటన్ నొక్కి ఖాతాల్లో జమ చేయనున్న సీఎం చంద్రబాబు
- ఒక్కో రైతు ఖాతాలో రూ. 7 వేలు జమ
- అన్నదాతా సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల
- అర్హులైన రైతులందరికీ ఇవ్వాలని అధికారులను ఆదేశించిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**టెక్కలి**

అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ నెల 19న రెండో విడత నిధులు జమ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం టెక్కలి నియోజకవర్గం లోని నిమ్మాడ క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి , డైరెక్టర్, 26 జిల్లాల జేడీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు సూచలను అధికారుల కు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు అదేరోజు విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కలిపి - మిగతా3లో



## సౌదీయాత్ర.. దుర్ఘటన దురదృష్టకరం

42 మంది యాత్రికులు దుర్మరణం చెందడం అత్యంత బాధాకరం

మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**(అంకుశం, అమరావతి, నవంబర్ 17):**

సౌదీ అరేబియా లో జరిగిన రోడ్డు ప్రమాద దుర్ఘటన పై ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.పవిత్ర ఉమ్రా యాత్ర లో భాగంగా, సౌది అరేబియాలోని మక్కా నగరం నుండి యాత్రికులతో బయలుదేరిన బస్సు, మదీనా నగరానికి 30 కి. మీ. దూరంలోని అల్ ముఫ్రిహాత్ ప్రాంతంలో డీజల్ ట్యాంకర్ ను ఢీ కొట్టడంవల్ల బస్సులోని 42 మంది యాత్రికులు దుర్మరణం చెందడం అత్యంత బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.ఉమ్రా యాత్ర విషాద దుర్ఘటన లో హైదరాబాద్ తో పాటు,పలు తెలంగాణ జిల్లాలకు చెందిన ఉమ్రా యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.మృతుల ఆత్మకు శాంతి కలగాలని, ఆ అల్లాహ్ వారికి స్వర్గ ప్రాప్తిని కల్గించాలని, వారి కుటుంబాలకు మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబాలకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# హిందూపురంలో ఏం జరుగుతోంది

**అనంతపురం :** హిందూపురం వైసీపీ ఇంచార్జ్ దీపికా రెడ్డి భర్త వేణురెడ్డి కార్యాలయంపై టీడీపీ కార్యకర్తలు దాడి చేశారు. ఆయన బాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేశారనిఈ దాడి చేశారు. ఎవరో హైదరాబాద్ లో ఉండే వాడి కాళ్ల కింద బతుకుతున్నాం.. వారికి ఓట్లు వేస్తాం, వారు హైదారబాద్‌లో కూర్చుంటాడు. మనం ఇక్కడ బానిస బతుకులు బతుకుతున్నాం... అని ఆయన వ్యాఖ్యానించారు. వేణురెడ్డి వ్యాఖ్యలపై టీడీపీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేసి.. ఆయన కార్యాలయంపై దాడి చేశారు. వేణు రెడ్డి భార్య దీపికారెడ్డి గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు తమ కార్యాలయంపై దాడి చేశారని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూపురంలోని వైసీపీ కార్యాలయంపై టీడీపీ నాయకులు , బాలకృష్ణ అనుచరులు చేసిన హింసాత్మక దాడి ప్రజాస్వామ్యంపైనే ప్రత్యక్ష దాడి అని మండిపడ్డారు. రాజకీయ పార్టీలు కార్యాలయాలను ధ్వంసం చేయడం, ఫర్నిచర్ పగలగొట్టడం, గాజు అద్దాలను పగలగొట్టడం, కార్యకర్తలపై భౌతికంగా దాడి చేయడం ప్రజాస్వామ్య నిబంధనల ప్రమాదకరమైన పతనాన్ని సూచిస్తుందని జగన్ అన్నారు. పోలీసులు పట్టించుకోకపోవడం మరింత ఆందోళనకరంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు రాజకీయ ఎజెండా కోసం ఆంధ్రప్రదేశ్ శాంతిభద్రతల యంత్రాంగాన్ని బహిరంగంగా దుర్వినియోగం చేస్తున్నారనే దానికి ఇది సూచికన్నారు. హిందూపురంలో టీడీపీ అల్లరిమూకలను ఎలా ప్రోత్సహిస్తున్నారో.. అల్లర్ల ద్వారా రాజకీయ వ్యతిరేకతను అణిచివేయడానికి ప్రయత్నిస్తుందో స్పష్టంగా చూపిస్తుందన్నారు. తన ప్రత్యర్థుల ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులను రక్షించలేని ప్రభుత్వానికి పాలన గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇది వైసీపీ పై మాత్రమే కాదు, ప్రజాస్వామ్యం, రాజకీయ స్వేచ్ఛను విశ్వసించే ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు .బాలకృష్ణ ఎక్కువగా నియోజకవర్గంలో ఉండరని ప్రచారం చేస్తూ.. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే దాడులు చేసినట్లుగా టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ అంశంపై ఇంకా బాలకృష్ణ స్పందించలేదు.

### తెరపైకి లోకల్ అస్త్రం

హిందూపురంలో లోకల్ నినాదం తేవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపి గెలుపొందుతూ వస్తోంది. ఇక్కడ టిడిపిని మట్టి కరిపించాలని ప్రత్యర్థులు చేసే ప్రయత్నాలు ఏవి ఫలించలేదు. ఈ నియోజకవర్గంలో టిడిపికి బలమైన పునాది ఉంది. దీని వెనుక నందమూరి కుటుంబం కృషి ఉంది. ఈ నియోజకవర్గ నుంచి నందమూరి తారక రామారావు ప్రాతినిధ్యం వహించారు. అటు తరువాత హరికృష్ణ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇదే నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ విజయం సాధించారు నందమూరి బాలకృష్ణ. ఎన్నెన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నా విపక్షాలకు హిందూపురం నియోజకవర్గం చిక్కలేదు. 2024 ఎన్నికల్లో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడిపోయింది. అయితే ఇప్పుడు వైసీపీ లోకల్ నినాదం తేవాలన్న ప్రయత్నంలో ఉన్నట్టు కనిపిస్తోంది.చిత్ర పరిశ్రమలో కొనసాగుతూనే రాజకీయాల్లో కూడా రాణిస్తున్నారు బాలకృష్ణ. హిందూపురం శాసన సభ్యుడిగా మూడుసార్లు ప్రాతినిధ్యం వహించిన ఆయన సినిమాలను కూడా కొనసాగిస్తున్నారు. అయితే నియోజకవర్గ విషయంలో మాత్రం ప్రత్యేక దృష్టితో ఉంటారు. ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి తప్పకుండా పర్యటనలు చేస్తారు. మరోవైపు ఇటీవల బాలకృష్ణ సతీమణి వసుంధర సైతం ఎక్కువగా నియోజకవర్గానికి వస్తున్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు. అటువంటి నియోజకవర్గంలో బాలకృష్ణ హవా చూస్తున్న ప్రత్యర్థులు హడలెత్తిపోతున్నారు. ఈ క్రమంలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా నందమూరి బాలకృష్ణ పై హిందూపురం నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ వేణు రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. దీంతో వేణు రెడ్డి కార్యాలయం పై టిడిపి శ్రేణులు దాడి చేసే దాకా పరిస్థితి వచ్చింది.గత ఎన్నికల్లో దీపిక రెడ్డి అనే మహిళ నేతను రంగంలోకి దించింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. చాలా సమీకరణలను వడబోసి దీపిక రెడ్డి సరిపోతారని భావించి ఆమెను పోటీలో పెట్టారు. అయితే ఆమె కనీసం బాలకృష్ణ కు పోటీ ఇవ్వలేకపోయారు. అయితే ఇప్పుడు తాజాగా నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా ఉన్న వేణు రెడ్డి మీడియా ముందుకు వచ్చి మాట్లాడారు. హైదరాబాదు నుంచి ఎవడో ఏలుతున్నాడని.. ఇంకెన్నాళ్లు ఈ బానిస బతుకులు అంటూ చేసిన వ్యాఖ్యలు టిడిపి శ్రేణులను ఆగ్రహం తెప్పించాయి. దీంతో వేణు రెడ్డి కార్యాలయం పై దాడి జరిగింది. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. జగన్మోహన్ రెడ్డి సైతం ఇంగ్లీషులో ట్వీట్ చేశారు. టిడిపిని రెచ్చగొట్టి.. శాంతిభద్రతల విఘాతంతో పాటు తప్పుడు ప్రచారం చేసేందుకు దీనిని ఒక ప్రయత్నం గా మలుచుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి గత ఎన్నికల్లో బాలకృష్ణను ఓడించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రయత్నం లేదు. ఈ క్రమంలో అనేక ప్రయోగాలు చేసి చేతులు కాల్చుకున్నారు.2024 ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణ ఓడించేందుకు సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బాధ్యతలు అప్పగించారు జగన్మోహన్ రెడ్డి. 2019లో జగన్ ప్రభంజనంలో సైతం బాలకృష్ణ గెలిచేసరికి వైసిపి కి మైండ్ బ్లాక్ అయింది. అందుకే 2024 ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణ గెలవకూడదని జగన్ భావించారు. ఆ బాధ్యతను సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అప్పగించారు. ఆయన తన సొంత నియోజకవర్గ పుంగనూరును కాదని హిందూపురంపై ఎక్కువగా దృష్టి పెట్టారు. అయినా సరే ఫలితం లేకపోయింది. అయితే ఇప్పుడు బాలకృష్ణ పై తప్పుడు ప్రచారాలకు వైసీపీ దిగుతుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇదంతా రెచ్చగొట్టడంలో భాగమేనని కామెంట్స్ వినిపిస్తున్నాయి.



# సెహభాష్ లోకేష్...

**విశాఖపట్టణం :** వ్యక్తి బలంగా ఉంటే వ్యవస్థ అద్భుతంగా రూపుదిద్దుకుంటుంది.. అలాంటి వ్యవస్థను నిర్మించిన వ్యక్తి ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాడు. అంతేకాదు తనలాంటి వ్యక్తులకు మరింత బలాన్ని ఇచ్చి అత్యంత బలోపేతమైన వ్యవస్థను నిర్మిస్తాడు. సరిగ్గా ఇలాంటి సూత్రాన్ని నమ్మారు కాబట్టే చంద్రబాబు నాయుడు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, జాతీయస్థాయిలో అద్భుతమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. తన దూర దృష్టితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఐటి గుమ్మంగా మార్చిన ఆయన.. ఇప్పుడు తన వారసుడు నారా లోకేష్ ద్వారా ఏపీ రాష్ట్రానికి సరికొత్త దశను, అద్భుతమైన దిశను చూపిస్తున్నారు.ఏపీలో ఐటీ మంత్రిగా పనిచేస్తున్న నారా లోకేష్.. ఏపీ రాష్ట్రానికి ఐటి కంపెనీలను తీసుకురావడంలో.. వేలకోట్ల పెట్టుబడులు పెట్టించడంలో విజయవంతమవుతున్నారు. ఇటీవల విశాఖపట్నం నగరంలో గూగుల్ తన డాటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. మరి కొద్ది రోజుల్లో డాటా సెంటర్ నిర్మాణం కూడా పూర్తి కాబోతోంది. ఇది పూర్తయితే విశాఖపట్నం నగరం రూపురేఖలే కాదు.. ఏపీ ముఖ చిత్రమే పూర్తిగా మారిపోతుంది. గూగుల్ డాటా సెంటర్ ద్వారా సరికొత్త ఎకో సిస్టం డెవలప్ అయి.. మరిన్ని ఐటి కంపెనీలు రావడానికి అవకాశం ఏర్పడుతుంది. అయితే ఇండస్ట్రీలను డెవలప్ చేయడానికి.. వినూత్నమైన ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కేవలం పరిశ్రమల కోసమే 50,000 ఎకరాల ల్యాండ్ బ్యాంకును సిద్ధం చేసింది.. ఇదే విషయాన్ని నారా చంద్రబాబు నాయుడు సగర్వంగా ప్రకటించారు.విశాఖపట్నం నగరాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చడానికి కంకణం కట్టుకున్న నారా లోకేష్.. ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే గూగుల్ సీఈఓ ద్వారా ప్రశంసలు అందుకున్న ఆయన.. తాజాగా విశాఖపట్నంలో జరుగుతున్న అఎఎ సమ్మిట్ ను పెట్టుబడులకు స్వర్గధామం లాగా నిర్మించుకుంటున్నారు. అంతేకాదు దిగ్గజ కంపెనీల అధిపతులను విశాఖపట్నం



నగరానికి ఆహ్వానించి.. భారీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. ప్రభుత్వంతో పెద్ద పెద్ద కంపెనీలు ఒప్పందాలు కుదుర్చుకోవడంలో నారా లోకేష్ కీలకపాత్ర పోషిస్తున్నారు. త్వరిత, ప్రభావంతమైన వ్యాపార అభివృద్ధిని సాధించడానికి నారా లోకేష్ దక్షతను ప్రదర్శిస్తున్నారు. ఇందులో భాగంగా పెద్ద పెద్ద కంపెనీల ఆధిపతులను నారా లోకేష్ కన్విన్స్ చేయగలుగుతున్నారు. నారా లోకేష్ పనితీరును కేంద్రమంత్రి పీయూష్ గోయల్, ఇతర మంత్రులు ప్రశంసిస్తున్నారు.. అదాని గ్రూప్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో 40 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టింది. అంతేకాదు మరింత స్థాయిలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉంది. అదాని గ్రూపును ఒప్పించడంలో నారా లోకేష్ తీవ్రంగా కృషి చేశారు. ాజఖీఓం ాఉా మేనేజింగ్ డైరెక్టర్ జస్బీర్ గుజ్రాల్ నారా లోకేష్ పనితీరును అభినందించారు.. తమ కంపెనీ పెట్టే పెట్టుబడులకు సంబంధించి కేవలం 14 రోజుల్లోనే ప్రభుత్వం నుంచి అనుమతులు లభించాయని.. దీనంతటికీ నారా లోకేష్ కారణమని గుజ్రాల్ అభిప్రాయపడ్డారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా సమ్మిట్ నిర్వహణ పట్ల హర్షం వ్యక్తం చేశారు.. ఇది బలమైన భాగస్వామ్యాలకు.. ఏపీ ఆర్థిక ముఖ చిత్రం పారిపోవడానికి సహకరిస్తుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.. ఏపీ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు.. వేలాదిమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు.. అయితే ఈ సదస్సుకు అతిరథ మహారథులు.. పెద్దపెద్ద కంపెనీల ప్రతినిధులు హాజరు కావడంతో విశాఖపట్నం నగరం అంతర్జాతీయంగా ఖ్యాతిని ఆర్జిస్తోంది.

## 19న పుట్టపర్తికి ప్రధాని...

**అనంతపురం :** శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి వేడుకలు జరుగుతున్నాయి గత గురువారం రోజున ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. భక్తులు పెద్ద సంఖ్యలో సత్యసాయి మహాసమాధిని దర్శించుకుంటున్నారు. మరోవైపు సత్యసాయి శతజయంతి సందర్భంగా బాలికల కోసం సత్యసాయి ట్రస్టు కొత్త పథకం తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. నవంబర్ 19న ప్రధానమంత్రి మోదీ పుట్టపర్తికి రానున్నారు. ఈ సందర్భంగా ప్రధాని చేతుల మీదుగా పథకం ప్రారంభిస్తారనే వార్తలు వస్తున్నాయి. అయితే ఇది కేవలం సత్యసాయి జిల్లాకే పరిమితమా.. కాదా అనేది కూడా తెలియాల్సి ఉంది.సత్యసాయి ట్రస్టు.. రాయలసీమ జిల్లా ప్రజలకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేని పేరు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు, విద్యార్థులకు అండగా నిలుస్తోంది. సామాజిక అవసరాలను గుర్తిస్తూ.. పేదల బతుకుల బాగు కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. ప్రస్తుతం సత్యసాయి శత జయంతి కార్యక్రమాలు జరుగుతున్న సంగతి తెలిసిందే.గురువారం రోజు నుంచి (నవంబర్ 13) పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులు పుట్టపర్తిలోని సత్యసాయి మహాసమాధిని దర్శించుకుంటున్నారు. వీరి కోసం ట్రస్టు భోజన ఏర్పాట్లు కూడా చేసింది. అయితే సత్యసాయి శత జయంతి వేడుకల సందర్భంగా బాలికల కోసం ఓ కొత్త పథకం తెచ్చే ఆలోచనలో సత్యసాయి ట్రస్టు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన లేదు.అయితే ప్రభుత్వ స్కూళ్లల్లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకూ చదువుతున్న బాలిక వివరాలు ఇవ్వాలని శ్రీసత్యసాయి జిల్లా డీఈవోను సత్యసాయి ట్రస్టు అధికారులు కోరటంతో ఈ వార్తలకు బలం చేకూరుతోంది.జిల్లాలో పదేళ్లలోపు బాలికలు 3800 మంది వరకూ ఉన్నట్లు అధికారుల అంచనా. ఈ వివరాలనే శ్రీసత్యసాయి ట్రస్టుకు అందించినట్లు తెలిసింది. పోస్టల్ డిపార్టుమెంట్ సాయంతో వీరికి పోస్టాఫీసుల్లో అకౌంట్లు తెరిచే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. బ్యాంక్ అకౌంట్లు తెరిచిన తర్వాత మండలాల వారీగా బాలికల అకౌంట్లోకి కొత్త మొత్తాన్ని ట్రస్టు జమ చేస్తుందనే ప్రచారం జరుగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించే ఆలోచనలో ట్రస్టు యాజమాన్యం ఉన్నట్లు తెలిసింది.

## 19న రైతు ఖాతాల్లో డబ్బు

-మొదటిపేజీ తరువాయి

రైతుల ఖాతాల్లో జమ చేయనున్న నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో కలిపి మొత్తం రూ.7వేలు అందించనున్నా మని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందాలని, రైతులకు చేయూతనివ్వ డం భారం కాదు.. బాధ్యత అని గుర్తెరగాలని అన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 19న వైయస్సార్ జిల్లా కమలాపురం నియోజకవర్గంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఎంపీసీఏలో ఇన్ యాక్టివ్ గా ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు సన్వయం చేసుకుని పర్యవేక్షణ చేసి వాటిని సరిచేయాలని సూచించారు. అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్లైన్లో రైతులు నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత 46,62,904, లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని అధికారులు మంత్రికి వివరించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు విడుదల చేయనున్నాయని చెప్పారు. ఈ పథకంపై సందేహాల నివృత్తి కోసం టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులో ఉంచాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అన్నదాత సుఖీభవ అందుకునే రైతుల సెల్‌ఫోన్లకు ఒక రోజు ముందే ‘ సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలి” అని తెలిపారు. తొలి విడతలో జమకానివి రైతుల నుంచి వచ్చిన పిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న వారికి అన్నదాత సుఖీభవ పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరగాలని అధికారులకు సూచించారు. వెబ్‌ల్యాండ్‌లో నమెదు కానివి, అర్హత ఉన్నవారికి అందలేదని రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న రైతులకు పథకం అందేలాచర్యలు తీసుకోవాలని సూచించారు. కింది స్థాయి సిబ్బంది గ్రామాల్లో పర్యటించి రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

## దొంగలు దొరికిపోతారనే భయంతోనే సతీష్ కుమార్‌ను అంతమొందించారు

-మొదటిపేజీ తరువాయి

రాజకీయ కుట్రలకు, దోపిడీకి పాల్పడటం భక్తులను తీవ్రంగా కలిచివేసిందన్నారు. టీటీడీ పరకామణిలో ఏకంగా వంద కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ చోరీ జరిగిందన్న వార్త ఆవేదనకు గురిచేసిందన్నారు. 2023 ఏప్రిల్ 29న నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేశారని, అయితే ఇంత భారీ దోపిడీకి సాధారణ సెక్షన్లు నమోదు చేయడం వెనుక కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దోపిడీ ముఠా పనిలా ఈ వ్యవహారం నడిచిందన్నారు. ఈ కేసు దర్యాప్తు తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని పార్థసారథి అన్నారు. కేసు పెట్టిన నెల రోజుల్లోపే, అంటే మే 31న ఛార్జ్‌షీట్ దాఖలు చేయడం, ఆ మరుసటి రోజే (జూన్ 1న) ఫిర్యాది సతీష్ కుమార్, నిందితుడు రవికుమార్ కలిసి కోర్టులో రాజీ మెమో దాఖలు చేయడం వెనుక ఎవరి ఒత్తిడి ఉందో తేలాలన్నారు. రూ.100 కోట్ల దోపిడీకి బదులుగా నిందితుడు రూ.14.5 కోట్ల ఆస్తులను టీటీడీకి ‘దానం’ చేసినట్లు చూపించి కేసును నీరుగార్చారని ఆరోపించారు. ఉన్నతాధికారుల ఒత్తిడితోనే సతీష్ కుమార్ రాజీకి అంగీకరించినట్లు విజిలెన్స్ నివేదికలు చెబుతున్నాయని పేర్కొన్నారు. ఈ కేసులో కీలక సాక్షిగా ఉన్న సతీష్ కుమార్ అనుమానాస్పద మృతి వెనుక పెద్ద కుట్ర ఉందని పార్థసారథి అన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్యను గుండెపోటుగా చిత్రీకరించినట్లే, సతీష్ కుమార్ మరణాన్ని కూడా ఆత్మహత్యగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సతీష్ సోదరుడు ఇది హత్యేనని చెబుతున్నా, పోలీసుల కంటే ముందే టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆత్మహత్యగా ప్రకటించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. రాజీ వ్యవహారం కూడా భూమన ఛైర్మన్ అయిన నెల రోజుల్లోనే జరగడంపై లోతైన దర్యాప్తు అవసరమన్నారు. గతంలో పరిటాల రవి, వివేకానంద రెడ్డి హత్య కేసుల్లో సాక్షులు చనిపోయినట్లే, ఈ కేసులోనూ సాక్షులను లేకుండా చేసే కుట్ర జరుగుతోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తును వ్యతిరేకించిన వైసీపీ నేతలు, ఇప్పుడు ఈ కేసులో సీబీఐ విచారణ కోరడం వాస్తవాలను నీరుగార్చే ప్రయత్నమేనని విమర్శించారు. గత ప్రభుత్వానికి తిరుమల శ్రీవారిపై భక్తి, గౌరవం లేవని, పవిత్ర క్షేత్రాన్ని దోచుకోవడానికి ఒక అవకాశంగా మాత్రమే చూశారని పార్థసారథి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో దోషులు ఎంతటి వారైనా సరే, వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని ప్రభుత్వం తరపున ఆయన హామీ ఇచ్చారు.

## ఏపీ రాజధానిగా అమరావతిని పార్లమెంట్‌లో చట్టం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్ల సమస్యలను పరిష్కరించాలి. రైతులకు ఇవ్వాల్సిన వార్షిక కౌలు కొంతమందికి జమ కాలేదు. వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలి. రాజధాని గ్రామాల్లో స్థానిక ఎన్నికలు గత పదేళ్లుగా జరగకపోవడం వల్ల నిధులు రాక.. మౌలిక వసతుల పనులు కుంటుపడ్డాయి. వాటికి సీఆర్‌డీఏ నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి. పలు కేటగిరిల్లో అసైన్డ్ రైతుకు ఇచ్చిన పాట్లకు రిజిస్ట్రేషన్ చేయట్లేదు. రాజధాని అన్ని గామాల్లో గ్రామ కంఠ సమస్యలు, భూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని పరిష్కరించాలి. రాజధానిలో పేదలకు ఇచ్చిన టిడ్కో ఇళ్లకు బ్యాంకులు ఇచ్చిన రుణాలపై గత ప్రభుత్వంలో ఉన్న వడ్డీ బకాయిలు చెల్లించాలి”అని అమరావతి రాజధాని రైతుల ఐకాస సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

## దగ్గరగా.. దూరంగా

-మొదటిపేజీ తరువాయి

అదే పెద్దలతో శభాష్ అంటూ చప్పట్లు కొట్టించుకుంటున్నారు. విశాఖ పెట్టుబడుల సదస్సులో అయితే కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ చంద్రబాబుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఏపీ సీఎం మాట్లాడుతున్నంతసేపు తన చప్పట్లతో ప్రోత్సాహం అందిస్తూ వచ్చారు. అలాగని ఆయన ఏదో ఒక డమ్మీ కేంద్రమంత్రి కాదు. అక్షరాల ప్రధాని నరేంద్ర మోడీ కోర్ టీం లో ఉన్న నేత. 2018లో ఎన్డీఏనుంచి దూరమయ్యారు చంద్రబాబు. అప్పటివరకు కేంద్ర ప్రభుత్వంతో భాగస్వామ్యమై పనిచేసిన ఆయన.. ఉన్నఫలంగా కేంద్ర ప్రభుత్వానికి దూరమయ్యారు. ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రాప్ లో పడ్డారు. ఆ సమయంలో కేంద్ర పెద్దలతో ఢీ కొట్టినంత పని చేశారు. అప్పుడే ఏపీలో చంద్రబాబు పని పట్టాలని కేంద్ర పెద్దలు నిర్ణయించుకున్నారు. కేంద్రానికి చెందిన ప్రత్యేక టీం ఏపీలో పనిచేసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయం వెనుక బిజెపి వ్యూహాలు ఉన్నట్లు అప్పట్లో టిడిపి అనుమానించింది. అయితే 2019 నుంచి 2024 మధ్య ప్రతి పరిణామాన్ని గుణపాఠంగా మార్చుకుంది టిడిపి. తన తప్పు తెలుసుకున్న చంద్రబాబు కేంద్ర పెద్దలతో సఖ్యత ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఇప్పటికీ కేంద్ర పెద్దలు చంద్రబాబును నమ్మడం లేదన్న ప్రచారానికి చెక్ చెబుతూ.. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ చంద్రబాబుకు అభినందనలతో ముంచెత్తడం విశేషం.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో.. సిఐఐ నేతృత్వంలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరిగింది. దాదాపు 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. అయితే కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోంది అని ఈ పెట్టుబడుల సదస్సుతో తేలిపోయింది. గత కొద్ది రోజులుగా ప్రపంచ దిగ్గజ సంస్థలు ఏపీకి వస్తున్నాయి. భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం ఏర్పాటు అవుతున్నాయి. తద్వారా ఏపీకి తమ సాయం ఉంటుందని కేంద్రం స్పష్టమైన సంకేతాలు పంపుతోంది. 2014 నుంచి 2024 వరకు ఏపీ విషయంలో కేంద్రం నుంచి అసంపూర్ణ సహకారం అందేది. కానీ గడిచిన 17 నెలల కాలంలో కేంద్రం వైఖరి చూస్తుంటే ఏపీ పట్ల పూర్తి ఉదారస్వభావం చూపుతున్నట్లు అర్థమవుతోంది. స్వయంగా ప్రధానికి అత్యంత సన్నిహితుడు అయిన పీయూష్ గోయల్ ఏపీ సీఎం చంద్రబాబు పట్ల చూపుతున్న గౌరవం చూస్తుంటే మాత్రం.. బిజెపి పెద్దలకు అత్యంత ఇష్టమైన నాయకుడిగా చంద్రబాబు అవతరించారని అనడంలో ఎటువంటి అతిశయక్తి లేదు.

# న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి

**- సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన లాయర్ల అసోసియేషన్**

- 41-ఏ చట్టాన్ని ఉపసంహరించాలి
- న్యాయవాదులకు 50 లక్షల ఉచిత ఆరోగ్యబీమా కల్పించాలి
- సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా న్యాయవాదుల పోరాట కమిటీ ధర్నా






**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 17:** ఇటీవల న్యాయవాదులపై రాష్ట్రవ్యాప్తంగా దాడులు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ తూర్పుగోదావరి జిల్లా న్యాయవాదుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కోర్టు, సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. తొలుత కోర్టు ప్రాంగణం వద్ద ఆందోళన చేపట్టిన న్యాయవాదులు ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకొని ధర్నా చేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ ప్రతినిధి పి.వి.వి.ఎస్.బి. రాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేలకు పైబడి న్యాయవాదులు వృత్తిని కొనసాగిస్తున్నారని, ఇటీవల పోలీసులు, నేరస్తులు న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించి దాడులు చేస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పిస్తూ చట్టం చేయాలని కోరారు. ఇదివరకు ఇచ్చిన 41ఏ చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాల లోపు శిక్షలకు సంబంధించి సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు ఇచ్చిన అధికారాలను ఉపసంహరించాలని, న్యాయస్థానంలోనే బెయిల్ పొందే అవకాశం కల్పించాలని కోరారు. న్యాయవాదులకు వారి కుటుంబ సభ్యులకు 50 లక్షల రూపాయల ఉచిత ఆరోగ్యబీమాను కల్పించాలని డిమాండ్ చేశారు. జూనియర్ న్యాయవాదులకు ఇచ్చే స్టైఫండ్ ను ఐదువేల నుండి 10000 కు పెంచాలని కోరారు.జూనియర్ న్యాయవాదులకు న్యాయపరిజ్ఞానం కోసం లైబ్రరీ నిమిత్తం నిధులు మంజూరు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులకు ప్రభుత్వం గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దూడల త్రినాధరావు, ధర్నాలకోట వెంకటేశ్వరరావు,సాదిక్ హుస్సేన్ ,ఎస్ ప్రవీణ్ కుమార్, బడుగు రాజు, కొండేటి వరలక్ష్మి, రూపా రాజేశ్వరి, బీరా అరుణ్ కుమార్, నంద జంగా రాజశేఖర్,బి వీరరాజు, దంగేటి మౌనిక,డి రాజా రత్నం, ఓట్లా శ్రీనివాస్, సందశి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ ప్రభంజనం
# సి ఐ ఐ సమ్మిట్ విజయవంతం

**-రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 17:** విశాఖపట్నం వేదికగా జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తరలివచ్చాయని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మొత్తం 613 అవగాహన ఒప్పందాల (ఎంఓయూ) ద్వారా సుమారు రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులను తీసుకురావడం కేవలం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని ఎమ్మెల్యే వేగుళ్ళ అన్నారు.ఒప్పందాల ద్వారా రాష్ట్రంలో 16,13,188 మందికి ఉపాధి అవకాశాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. ప్రభుత్వం ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన రావడంతో జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని అన్నారు.అంచనాలకు మించి పరిశ్రమలు ఏపీ వైపు పరుగెత్తి రావడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లోకేష్ ల నాయకత్వంలో అభివృద్ధి మళ్ళీ ట్రాక్ పైకి వచ్చిందన్నారు. ఇదీ నిదర్శనం అని ఎమ్మెల్యే వేగుళ్ళ అన్నారు. ఇంధనం, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు–వాణిజ్యం, ఏపీ సీఆర్డీఏ, మున్సిపల్ శాఖల పరిధిలో ఈ కీలక ఒప్పందాలు కుదిరాయని అలాగే ఈ సదస్సు విజయవంతం కావడం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి దోహదపడుతుందని అన్నారు .పెట్టుబడులు రావడమే కాదు ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేసి ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు స్పష్టమైన ప్రణాళికతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఇందుకు ఎంతగానో సహకరిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

## ఘనంగా సత్యసాయి జయంతోత్సవం

- సత్యగీత పుస్తకావిష్కరణ
- బాబా సేవలు అమోఘం





**అంకుశం న్యూస్ హిందూపురం నవంబర్ 17:** స్థానిక హిందూపురంలోని సప్తగిరి కళాశాలలో వడ్డి సుధాకర్ అధ్యక్షతన సత్యసాయి జయంతోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈశ్వర్ రెడ్డి, నగర కార్పొరేషన్ డైరెక్టర్ మణిప్రియ హాజరై సత్యగీత కవితా సంకలనాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అతిథులు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బాబా సేవలు అమోఘమని వారి బోధనలు మానవ సంక్షేమానికి నిలయాలని కొనియాడారు. సంకల్ప బలమే విజయానికి నాంది అని ఆత్మీయ అతిథి మణిప్రియ మాట్లాడారు. అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ మానవాళి క్షేమం కోసం బోధనలు చేసిన దైవ స్వరూపం సత్యసాయి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో లేపాక్షి ఫౌండేషన్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ కమిటీ సభ్యులు గురు కాశీ విశ్వనాథ్ గంగాధర్ ,ఏ ఓ గంగిరెడ్డి, ఎంబిఏ ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ రెడ్డి, కర్ణాటక కవులు అమర్నాథ్, రాధామణి, రాజ్యలక్ష్మి, బీజ శ్రావణి, ప్రసూన తదితర కవులు కవయిత్రులు పెద్దలు పాల్గొన్నారు.

## సౌదీ అరేబియాలో బస్సు ప్రమాదంపై కదిరి నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్ దిగ్భ్రాంతి



**అంకుశం న్యూస్ కదిరి నవంబర్ 17:** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 40 మంది పైగా మక్కా నుండి మదీనాకు వెళుతున్న సమయంలో డీజిల్ ట్యాంకర్‌ను బస్సు ఢీకొన్న ఘటనలో యాత్రికులు మరణించడం అత్యంత బాధాకరం.ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబసభ్యులకు ప్రగాడ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

## అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలి





**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అంకుశం న్యూస్ అనంతపురం, నవంబర్ 17 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున రెడ్డి, ఆనంద్, రమేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 395 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రతి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ (గ్రీవెన్స్) పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

- ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, హౌసింగ్ పిడి శైలజ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, డిఎండబ్ల్యుఈ రామసుబ్బారెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, మైన్స్ డిడి ఆదినారాయణ, ఎల్డిఎం నరేష్ రెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి మరుపిళ్ల అందించిన సేవలు చిరస్మరణీయం

- ఏపీ నగరాల కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల పార్థివ దేహనికి నివాళులర్పించిన ఎంపీ కేశినేని శివనాథ్



**అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 17:** ఏపీ నగరాల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరుపిళ్ల తిరుమలేష్ (59) మృతి పార్టీకి తీరని లోటని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. సోమవారం తెల్లవారు జామున మరుపిళ్ల తిరుమలేష్ ఆయన నివాసంలో అనారోగ్య కారణంగా మృతి చెందారు. పశ్చిమ నియోజకవర్గం కోమల్ విలాస్ సెంటర్ లోని శిల్పా ఆశ్రమం వీధిలో ని ఆయన నివాసం వద్ద మరుపిళ్ల తిరుమలేష్ పార్థివదేవానికి ఎంపీ కేశినేని శివనాథ్, దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా, నాగవంశీయుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న) లతో పాటు టిడిపి నాయకులతో కలిసి పూలమాల వేయటంతో పాటు, తెలుగుదేశం పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళు లర్పించారు. తిరుమలేష్ మృతి పట్ల ఎంపీ కేశినేని శివనాథ్ సంతాపం ప్రకటించారు. తిరుమలేష్ భార్య కేదారేశ్వరి, కుమారుడు సోహైల్, కుమార్తె జ్ఞానేశ్వరిలకు ఎంపీ కేశినేని శివనాథ్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ అండగా వుంటుందని భరోసా కల్పించారు.

## నేడు రోడ్డు పరిశీలనకు రానున్న జెసి పవన్ రెడ్డి, మెగా కృష్ణారెడ్డి



అనంతపురం నుండి తాడిపత్రి, బుగ్గ వరకు రైల్వే లైన్ పనులను మెగా కన్స్ట్రక్షన్ కంపెనీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 650 కోట్ల రూపాయల రోడ్డు పనులు చేపట్టింది... ఆ పనులు కాస్త ఆలస్యం అవుతుండడంతో తాడిపత్రి, కడప, అనంతపురం ప్రయాణికులకు జరుగుతున్న ఇబ్బందిని పవన్ రెడ్డి అతని స్నేహితుడైన మెగా కృష్ణారెడ్డికి వివరించారు... తన స్నేహితుడైన పవన్ రెడ్డి అనంతపురం జిల్లా ప్రజల సమస్యను దృష్టికి తేవడంతో వెంటనే ఏకంగా మెఘ కృష్ణారెడ్డి, పవన్ రెడ్డితో కలిసి పనుల పరిశీలనకు సోమవారం (నేడు)రానున్నారు... మేఘ కృష్ణారెడ్డి తాడిపత్రికి రానుండటంతో జేసీ బ్రదర్స్ అతిథి ఏర్పాట్లు వారి స్వగృహంలో ఏర్పాటు చేయనున్నారు...

## చెప్టా నిర్మాణానికి శంకుస్థాపన చేసిన షంషూర్




**కనిగిరి నవంబర్ 17 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని స్థానిక న్యూ వాటర్ ట్యాంక్ మూడవ లైన్ లో వాహనాలు వెళ్లడానికి సౌకర్యం లేక నిరుపయోగంగా ఉన్న రోడ్డుకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో చెప్ట నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త షేక్ షంషూర్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా షంషూర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మన ప్రియతమ శాసనసభ్యులు డేరింగ్ అండ్ డైనమిక్ లీడర్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్, పట్టణ యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఖాజా రహమతుల్లా, బూత్ ఇంచార్జ్ సలాం షేక్ ఖాజా మొహిద్దిన్, హాస్పిటల్ డైరెక్టర్ మొబీనా మౌలాలి, జనసేన పార్టీ నాయకులు యలమందల రహీముల్లా, తెలుగుదేశం పార్టీ నాయకులు కోడిగుంపల షేక్ నాయబ్ రసూల్, కందురోల్లపల్లి జిలాని, పఠాన్ ఖాజావలి, దిల్ దార్, షేకీబ్, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

## ఆనంద అమృతవల్లి సమేత శ్రీ కళ్యాణ సోమేశ్వర స్వామి వారి కల్యాణం లో పాల్గొన్న సినీ నటుడు గౌతంరాజు దంపతులు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 17:** ద్రాక్షారామ బెస్తవీధి లో వెలసిన ఆనంద అమృతవల్లి సమేత సోమేశ్వర స్వామి ఆలయం వద్ద స్వామి వారి కల్యాణం జరిగింది. కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా ఆదివారపు పేట కు చెందిన కీర్తి శేషులు. గంపల సోమేశ్వరరావు వారి ధర్మ పత్ని భార్గవి ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. సినీ నటుడు గౌతంరాజు దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాట్ల నాగేశ్వరరావు, గంపల వెంకట సోమరాజు,వాసంశెట్టి భవానీ శంకర్, కనకమేడల సాంస్కరనంద స్వామీజీ, మాజీ సర్పంచ్ యాట్ల చిన్న అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## ధర్మవరం కవి ఎల్. ప్రఫుల్ల చంద్ర కు సన్మానం!






**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 17:** గ్రంధాలయాల వారోత్సవాలు సందర్భంగా ధర్మవరం ప్రభుత్వ గ్రంధాలయం లో సోమవారం కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ రచయిత కవి, గుర్రం జాషువా అవార్డు గ్రహీత ఎల్. ప్రఫుల్ల చంద్ర పాల్గొని గ్రంధాలయాలు విజ్ఞాన నిలయాలు అంటూ కవిత వినిపించి రంజింప జేశారు. ఈ కార్యక్రమం లో మహిళా లైబ్రరియన్ అంజలి సౌభాగ్య వతి, పాల్గొని కవులు నక్కల వెంకటేష్,కాకుమాను రవీంద్ర, గాయకుడు జె. నాగరాజు ఆహ్వానించి కవి సమ్మేళనం విజయవంతం చేసారు. ఇంకా ఈ కార్యక్రమం లో రాము, రమణ నాయక్, గంగాధర్, సరస్వతమ్మ తదితరులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.కవి సమ్మేళనం సందర్భంగా తనను కవులను సత్కరించిన ధర్మవరం ప్రభుత్వ గ్రంధాలయం అధికారిని అంజలి సౌభాగ్యవతి కి ఎల్. ప్రఫుల్ల చంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీసు " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 83 పిటీషన్లు

- జిల్లా ఎస్పీ పి.జగదీష్ గారి ఆదేశాలతో పిటీషన్లను స్వీకరించిన అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం నవంబర్ 17:** జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన " PGRS (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక)" కార్యక్రమానికి ప్రజల నుండీ 83 పిటీషన్లు వచ్చాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. డీఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా సంబంధిత ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.

# ప్రతి ఇంటికి ఒకరు ప్రచారకర్తగా ప్రభుత్వ పథకాలను వివరించాలి.

## – రాయదుర్గంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.

**అంకుశం న్యూస్ రాయదుర్గం నవంబర్ 17:** రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ చేస్తున్న మంచిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రతి ఇంటికి ఒక్కరు ప్రచారకర్తగా పని చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. రాయదుర్గంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్ల వైకాపా విధ్వంసకర పాలనలో రాష్ట్రం చాలా వెనకబడిపోయిందన్నారు. చంద్రబాబు నిరంతర శ్రమ, కృషితో ఇప్పుడిప్పుడే అభివృద్ధి పట్టాలెక్కుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ హామీలను ఏడాదిన్నరలోనే అమలు చేశామన్నారు. ఇదే నేపథ్యంలో అభివృద్ధిలోనూ రాష్ట్రం శరవేగంగా ముందుకు దూసుకుపోతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు లదే ఆ ఘనతని మెచ్చుకున్నారు. ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ పారిశ్రామికవేతల సదస్సులో రాష్ట్రానికి సుమారు రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత వారిదే అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగనంత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రంలో చేపట్టడం ఓ రికార్డుని పేర్కొన్నారు. కూటమి ప్రగతి యజ్ఞాన్ని జీర్ణించుకోలేని జగన్ అండ్ కో కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం సాగిస్తోందన్నారు. మరి ముఖ్యంగా చంద్రబాబు, లోకేష్ బాబులపై అసత్య ఆరోపణలు,



నిందనలువేస్తూ ప్రజల్లో ప్రభుత్వ ప్రతిష్ట దిగజార్చేందుకు ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తపరిచారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ మంచిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఇలాంటి అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇందుకోసం ప్రతి కుటుంబం నుంచి ఒకరు ప్రచారకర్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

జిల్లాలో హిందూపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి పెట్టనికోటన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్.టి.రామారావు 1985 నుండి మూడు సార్లు ఈ నియోజకవర్గ నుంచి గెలుపొందిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయన అనంతరం తనయులు వరుసగా గెలుస్తూ వస్తున్నారన్నారు. ఎన్టిఆర్ కుటుంబ సభ్యుల ఏలుబడిలో హిందూపురం దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణపై వైకాపా నేతలు అవాకులు, చివాకులు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజాహిత కార్యక్రమాలతో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతున్న ప్రాంతంలో వైకాపా నేతలు పని గట్టుకుని విమర్శలు చేయడాన్ని పార్టీ, బాలకృష్ణ అభిమానులు సహించరని గుర్తు చేశారు. ఇకమీదటైనా లేనిపోని వివాదాలు సృష్టించే ప్రయత్నాన్ని వారు మానుకోవాలని హితవు పలికారు.

అన్నదాత సుఖీభవ కింద రెండో విడత ఆర్థిక సహాయాన్ని ఈనెల 19న చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని కనేకల్లు కేంద్రంలో చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో 38,508 మంది రైతులకు రూ.26.95 కోట్లు రైతుల ఖాతాలో జమా చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా చేతోడు వాదోడుగా ఉంటూ వస్తుందన్నారు విత్తనం నుంచి పంట అమ్మకం దాకా అన్ని దశల్లోనూ రైతులకు అండగా నిలుస్తోందన్నారు. నాణ్యమైన విత్తనం అందచేయడంతో పాటు కనీస మద్దతు ధరపై కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించి పంట ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతుకు అండగా నిలుస్తోందని కాలవ తెలియజేశారు.

# ఎస్టీలకు అన్ని అంశాల్లో ప్రాధాన్యత ఉంటుంది..

## – ఎస్టీ కమిషన్ ఛైర్మన్, సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు

**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 17:** రాష్ట్రంలో ఎస్టీ కులాల వారి హక్కులు, అభ్యున్నతి కోసం ఎస్టీ కమిషన్ బలంగా పని చేస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సోమవారం విజయవాడలో తుమ్మల కళా క్షేత్రంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ ఛైర్మన్, ఇతర సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఎస్టి కమిషన్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సొల్ల బొజ్జి రెడ్డి, సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వెంకటప్ప, ఇతర కమిషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా జిల్లాకు చెందిన వెంకటప్పకు ఎస్టీ కమిషన్ సభ్యుడిగా అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. నూతన కమిటీ సభ్యులు



ఎస్టీలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్నింటినీ అందించేందుకు కృషి చేస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఎస్టీలకు అన్ని అంశాల్లో ప్రధాన్యత ఇస్తుందన్నారు. ఎస్టీల్లో వెనుకబడిన వారి కోసం ప్రత్యేకంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టనుందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎస్టీలకు తన వంతుగా సహకారం అందిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 17:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు సోమవారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు.

ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చన, నిత్య అర్చన జరిపారు. అనంతరం ఉదయం 6.30 గంటలకు నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్థంభ తిరుమంజనం నిర్వహించారు. ఉదయం 9.15 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గజపటాన్ని ఆరోహణం చేశారు. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, కంకణ భట్టార్ పి. శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబు స్వామి, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఈవో శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్ప కళాశాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, ఆయుర్వేద ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ, సోమవారం ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. మాడ వీధుల్లో ఉండే ప్రతి భక్తుడికి వాహన సేవ దర్శనం కల్పిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులందరికీ





మూల మూర్తి దర్శనం చేయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన గజ వాహన సేవ, పంచమీ తీర్థంకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని, ఇందుకు అవసరమైన భద్రత, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి వాహన సేవలో పాల్గొని, అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు.

శుక్రవారపు తోటలో ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన బాగా ఉందని, బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చే భక్తులతో పాటు స్థానికులు కూడా సందర్శించాలని ఈవో కోరారు. ఇదిలా ఉండగా రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారు చిన్న శేష వాహనంపై నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారు.

# ఆఖరి కార్తీక సోమవారం కావడంతో శివనామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

- కార్తీక నాలుగో సోమవారం పర్వదినం,భక్తజనంతో కిటకిట
- పలివెల శ్రీ ఉమా కొప్పులింగేశ్వర స్వామి క్షేత్రంలో అశేష జన సందోహం

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 17:** పుణ్యప్రదమైన కార్తీక మాసంలో నాలుగో సోమవారం పర్వదినం రోజున కొత్తపేట నియోజకవర్గంలోని శైవ క్షేత్రాలన్నీ భక్త జనసంద్రంగా మారాయి. రుద్రుడు, త్రినేత్రుడు, భక్త సులభుడు అయిన ఆ ముక్కంటిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్త కోటితో 'ఓం నమఃశివాయ', 'హర హర మహాదేవ' మంత్రాలు అన్ని ఆలయాలలో ప్రతిధ్వనించాయి. కొత్తపేట మండలంలోని పలివెల శ్రీ ఉమా కొప్పులింగేశ్వర స్వామి (స్వయంభూ) దేవాలయంలో వైభవం ఈరోజు ఉచ్ఛస్థితిలో నిలిచింది.?వేకువ జాము నుండే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని, జటాజూటధారి అయిన శివయ్యకు పంచామృతాలతో మహా రుద్రాభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.?ముఖ్యంగా మహిళా భక్తులు భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగణంలో, ఉసిరి కొమ్మల వద్ద కార్తీక దీపాలను వెలిగించి, పరమేశ్వరుడి కృప కోసం మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పరిసరాలన్నీ కార్తీక దీపాల కాంతులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.?భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ఈఓ పి.



కామేశ్వరరావు పర్యవేక్షణలో సిబ్బంది ఎలాంటి అసౌకర్యం లేకుండా, భక్తులకు సత్వర దర్శనం లభించేలా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. భక్తులందరి సహకారంతో ఏర్పాటు చేసిన నెలరోజుల ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమం తోట వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో నేటికీ నిరాటంకంగా కొనసాగుతోంది.

## ఈశ్వరుడి ఆశీస్సులు రాష్ట్రాభివృద్ధిపై, ప్రజలపై వుండాలి

- : ఎంపీ కేశినేని శివనాథ్
- :పెదకాకాని శివాలయంలో సతీసమేతంగా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక పూజలు






**అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 17:** రాష్ట్రాభివృద్ధిపై, ప్రజలందరిపై ఆ శివ–పార్వతుల ఆశీస్సులు వుండాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరుకున్నారు. కార్తీక మాసం సందర్భంగా పెదకాకాని లోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం సతీసమేతంగా ఎంపీ కేశినేని శివనాథ్ సందర్శించారు. ఎంపీ కేశినేని శివనాథ్, జానకి లక్ష్మీ దంపతులకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు, వేద పండితులు స్వాగతం పలికారు. కార్తీక సోమవారం కావటంతో భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారికి అభిషేకం చేయించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో దీపారాధన చేశారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందించగా, ఆలయ ఈవో గోగినేని లీలాకుమార్ స్వామివారి చిత్ర పటాన్ని బహుకరించారు.

## రాప్తాడులో భారీ పరిశ్రమలు

- మోడీసీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం
- పరిశ్రమలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- రాప్తాడు శాసన సభ్యురాలుపరిటాల సునీత పరిటాల శ్రీరామ్








**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 17:** రాప్తాడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని పరిశ్రమలకు అన్ని విధాలుగా అండకా ఉంటామని వారికి ఎటువంటి సహకారం కావాలన్నా మేము తోడుగా ఉంటామని సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పెద్ద ఎత్తున రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని ఈ పరిశ్రమల ద్వారా పెద్ద ఎత్తున నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ అన్నారు రాప్తాడు ధర్మవరం నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని అందరికీ అవకాశాలు వచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రానికి సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వస్తున్నారని లక్షలాది కోట్ల రూపాయలు నిధులు రాష్ట్రానికి రానున్నాయని పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ అన్నారు. నాడు టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి సహకారంతో రాప్తాడులో జాకీ పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగింది. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో తోపు అతని సోదరుల వసూళ్ల ప్రయత్నం కారణంగా.. జాకీ పరిశ్రమ రాప్తాడును వదిలి వెళ్ళిపోయింది. తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అదే కంపెనీ లేక ఇతర కంపెనీలను తీసుకొస్తానని, ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానం మేరకు ఈరోజు అదే స్థలంలో ప్రముఖ వస్త్ర కంపెనీ రేమండ్ పరిశ్రమను 497 కోట్లు పెట్టుబడితో 4వేల మందికి ఉపాధి కల్పించే విధంగా పెట్టుబడులు పెట్టడం జరిగింది. రాప్తాడు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన చంద్రబాబు నాయుడు గారికి ఎన్.డి.ఏ ప్రభుత్వానికి ఈ సందర్భంగా మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇందులో భాగంగానే ప్రధాని మోదీజీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ గార్ల చిత్రపటాలకు ఈరోజు రాప్తాడు సమీపంలో, గతంలో జాకీ పరిశ్రమకు, ప్రస్తుతం రేమాండ్స్ పరిశ్రమకు కేటాయించిన స్థలంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.

## ప్రైవేట్ కళాశాల చదువులు కన్నా ప్రభుత్వ కళాశాల చదువులు మిన్న!

ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి

**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 17:** అడ్మిషన్ డ్రైవ్ కింద ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి ఆధ్వర్యంలోసోమవారం పోతుకుంట జడ్ పి హైస్కూల్ నందు ప్రభుత్వం ఆదేశాలు మేరకు అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల సిబ్బంది వనిత, సునీత, అరుణ, శాంతి, కె.మల్లికార్జున,పెద్దన్న, ప్రభాకర్, రామాంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

